APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 15-03-2025 | సంపుటి : 15 | సంచిక : 232 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పోలీసుల కస్టడీలో నిందితుడు మృతి

2లో



మా బంగారం తుప్పు పడుతోంది

2లో



## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి, నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు

మిగతా 2వ పేజీలో...

## రేవంత్ రెడ్డిది దుష్టపాలన

- ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా
- సబితా ఇంద్రారెడ్డి విమర్శలు

**రంగారెడ్డి- నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించకుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా

మిగతా 2వ పేజీలో...

## స్పీకర్‌కు సామాజిక గుర్తింపు అంటగడతారా?



- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని డిమాండ్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

అసెంబ్లీ బడ్జెట్ ప్రసంగం అనంతరం గవర్నర్‌కు ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వివాదం, ఆ తర్వాత స్పీకర్‌తో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వాదన నేపథ్యంలో మాజీ మంత్రిని సభ నుంచి స్పీకర్ సస్పెండ్ చేయడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తప్పుబడుతున్న విశయం తెలిసిందే! అయితే, స్పీకర్ చైర్‌లో ఉన్న వ్యక్తికి

మిగతా 2వ పేజీలో...

# ఢిల్లీ చుట్టూ తిరిగి రూపాయి తేలే

- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు
- రాహుల్‌తో సంబంధాలు తెలంగాణకేం అవసరం
- మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి, ఊడితే మాకేంటి?
- పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతున్నరు


**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

**రాహుల్‌తో సంబంధాలు తెలంగాణకేం అవసరం**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. గల్లీలో హోదాను మరిచి తిట్లు ఢిల్లీలో చిట్ చాట్లు. కాలు గడప దాటదు కానీ ఢిల్లీలో మాటలు కోటలు దాటుతున్నాయి అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లలేక పంటలు ఎండి పోతున్నయి పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతున్నారు కనీసం సాగునీళ్లపై సమీక్ష లేకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్. 39సార్లు ఢిల్లీ పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప ఢిల్లీ నుండి సాధించిన పని,

మిగతా 2వ పేజీలో...



## 11 ఏండ్ల పోరాటం.. 11 స్థానాలకే పరిమితం చేశాం

- అసెంబ్లీ గేటును తాకనీయమన్నారు
- వందశాతం స్ట్రయిక్ రేటుతో సాధించి చూపాం
- ఎన్నికల్లో ఓడినా అడుగు ముందే వేసి చూపాం
- మనం నిలబడ్డం.. టిడిపిని నిలబెట్టాం
- జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం

**పిఠాపురం- నీలగిరివార్త :**

జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని అన్నారు. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది



పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం సట్రయిక్ రేట్ సాధించాం అంటే అది జనసేన పవర్ అని అన్నారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ వివరించారు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని


మిగతా 2వ పేజీలో...

## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

- పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
- వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
- నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
- పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి- నీలగిరివార్త :**

ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్



పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు. నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర

మిగతా 2వ పేజీలో...

## విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

- మొయినాబాద్ ఫాంహౌస్ కోడిపందేల కేసులో హాజరు



2లో

విజయశాంతి సినిమాలు చూస్తారేమో

## కానీ ఓట్లు వేయరు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి.
- నాకోసం ప్రచారంచేస్తా అంటే వద్దని చెప్పా!
- విజయశాంతిపై సొంత పార్టీ నేతలే వివాదాస్పద వ్యాఖ్యలు



2లో

## గ్రూపు-3 ఫలితాలు విడుదల

- ప్రకటించిన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం
- భర్తీ కానున్న 1365 పోస్టులు





2లో

## వరంగల్‌లో లేడీ కిలాడీ!

- పాఠశాలల బాలికలే టార్గెట్‌గా దారుణాలు
- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి

**వరంగల్- నీలగిరివార్త :**

వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపి స్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ



జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల

మిగతా 2వ పేజీలో...

## కొలిక్కిరాని టిబిజెపి అధ్యక్ష పదవి

- బిసి నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ



అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక



**తిరుమల- నీలగిరివార్త :** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మా బంగారం తుప్పు పడుతోంది

- మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్
- తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చుంది.

# గ్రూపు-3 ఫలితాలు విడుదల

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

# విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**మొయినాబాద్ ఫాంహౌస్ కోడిపందేల కేసులో హాజరు**



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్.

# పోలీసుల కస్టడీలో నిందితుడు మృతి

- చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ
- నిజామాబాద్‌లో వెలుగుచూసిన సంఘటన



**నిజామాబాద్- నీలగిరివార్త :**
నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# 11 ఏండ్ల పోరాటం.. 11 స్థానాలకే పరిమితం చేశాం

మొదటిపేజీ తరువాయి..



ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడతామని ప్రకటించారు. కరెంట్ షాక్ కొట్టి చావు బతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యా. రుద్ర వీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. మిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలి. జనసేన సభకు వచ్చి సినిమాల గురించి మాట్లాడవద్దు. ఎందుకంటే.. ఇక్కడున్న జనసైనికులంతా ప్రాణాలకు తెగించి వచ్చారు. 450 మంది జనసైనికులు సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం ఇక్కడ సినిమాల గురించి మాట్లాడవద్దని చెబుతున్నని అభిమానులను సుతిమెత్తగా వారించారు. అనేక ఇబ్బందులు పడి 11 ఏళ్లు పార్టీని నడిపా. మన పార్టీకి 11వ సంవత్సరం.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశాం. నేను రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమా ఉపకరణం మాత్రమే. ఖుషీ సినిమా చూసి గద్దరన్న నన్ను ప్రోత్సహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు నన్ను ఎంతో ప్రభావితం చేశారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే నా కోరిక. చంటి సినిమాలో మీనాను పెంచి నట్టు నన్ను పెంచారు. అలాంటి నేను సినిమాలు చేస్తానని, రాజకీయాల్లోకి వస్తానని ఎవరూ ఊహించి ఉండరు. నేను డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐను కావాలని మా నాన్న అనే వారు. బయటకు వెళ్తే ఏమవుతానో అని మా ఇంట్లో నిత్యం భయపడేవారని పవన్ అన్నారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి, మామయ్య కేంద్ర మంత్రి అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలి అని ఎక్కడా రాసిలేదు కదా? దశాబ్దం పాటు పార్టీని నడిపానంటే.. వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎంతో కోల్పోయా. అయినా.. ఈ జయకేతనం సంతృప్తి నిచ్చింది. సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో అన్నారు. వ్యక్తిగా ఎదగాలి, అధికారమే ముఖ్యం.. దాని కోసం గూండాలను వాడుకుంటాం.. హత్యలు చేయిస్తాం. రూ.వేల కోట్లు దోచేస్తాం. కులాల మధ్య చిచ్చు పెడతాం.. కోడికత్తిని వాడుకుంటాం. తద్వారా లాభపడతామన్నది ఇంకో పద్ధతి. నేను అలాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే దేశం కోసం నిలబడే యువత రావాలి అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వందమందిని ఎంపిక చేసి దేశం కోసం తయారు చేస్తామని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా, ఉత్తేజ పూరితంగా, దేశం కోసం తానో సైనికుడిని అన్న తీరుగా సాగింది. ఓ రకంగా చెప్పాలంటే జనసేన జయకేతనం సభలో పవన్ కల్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తన ప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తి దాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చమిల్లై.. అచ్చమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని. ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం అన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టిన వారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం. అలాగే తెలం గాణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోత్తుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయ పూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్ఫూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు.. జనసేన వీరమహిళలు.. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ బీమ్‌లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు పవన్ కల్యాణ్. తన ప్రసంగం సందర్భంగా పవన్ కల్యాన్ భారత్ మాతాకీ జై అని నినదించారు. నేడు హెలీ పండుగ.. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది.. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు.. హెలీ రావడం యాధృచ్చికం కాదు.. భగవంతుని నిర్ణయం. తమిళ నాడు షణ్ముఖ్ యాత్రకు వెళితే.. నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు. మహారాష్ట్ర వెళితే.. సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా.. 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది అన్న పవన్.. భారత్ మాతాకీ జై అని నినదించారు. 2009 లో ప్రజారాజ్యంతో నా రాజకీయం ప్రారంభమైంది. కానీ 2003 లో నా తండ్రికి చెప్పా.. నేను రాజకీయాల్లోకి వస్తా అని. నేను సమాజం మీద బాధ్యతతో ఆలోచించా. సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు. నా ఖుషీ సినిమా చూసి.. గద్దర్ మా అన్నయ్యల ద్వారా నన్ను కలిశారు. ఏ మేరా జహా అనే పాటలో నా సీన్స్ చూసి.. నన్ను గద్దర్ అభినందించారు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఏర్పడింది. 2006 లో ఢిల్లీ నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చి రాజకీయాల్లోకి వస్తారా అని నన్ను అడిగారు. నాకు అప్పుడు రాజకీయాలపై అవగాహన లేదని, మెచ్యూరిటీ వచ్చాక వచ్చి కలుస్తా అని చెప్పాను. ఆ వ్యక్తిని ఇప్పటికీ అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాను. ఆయనే ప్రొఫెసర్ శ్రీపతి రాముడు గారు. నన్ను సినిమాల్లో చూసి ఓజీ అంటున్నారు. నేను సమాజం కోసం ఆలోచన చేసే ఇటువంటి వారిని చూస్తాను. అణగారిన వర్గాల కోసం పని చేసే వ్యక్తి మన ప్రొఫెసర్ గారు. నా గుండెల నుంచి ప్రొఫెసర్ గారికి ప్రేమను మాత్రం ఇవ్వగలను.. అంటూ సన్మానించిన పవన్ కళ్యాణ్. 11 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టినప్పుడు ఒక్కడినే.. ఈ 11 యేళ్లల్లో నేను పడ్డ కష్టాలు, బాధలు ఏమిటో కొంతైనా మీతో పంచుకుంటాను. మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నాను.. మీరే నా కుటుంబం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి ఛైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# వరంగల్‌లో లేడీ కిలాడీ!

మొదటిపేజీ తరువాయి..

క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విజయశాంతి సినిమాలు చూస్తారేమో కానీ ఓట్లు వేయరు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి.
- నాకోసం ప్రచారంచేస్తా అంటే వద్దని చెప్పా!
- విజయశాంతిపై సొంత పార్టీ నేతలే వివాదాస్పద వ్యాఖ్యలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగెస్ పార్టీ నుంచి తాజాగా ఎమ్మెల్సీ బాధ్యతలు తీసుకున్న విజయశాంతి పై సొంత పార్టీ నేతలే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. విజయశాంతి కోసం సినిమాలు చూస్తారేమో కానీ ఓట్లు వేయరని బాంబుపేల్చారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలోఉన్న పాత్ర పై ఆయన స్పందించారు.ఎన్నికలసమయంలో విజయశాంతి నాకోసం ప్రచారం చేస్తా అంటే నాకే నెగిటివ్ అవుతుందని వద్దని చెప్పానని సంచలనవ్యాఖ్యలు చేశారు. సినిమా నటుల కోసం సినిమాలు చూస్తారు కానీ ఓట్లు వేయరని ఆయన అన్నారు.విజయశాంతి సినిమాలు ఎన్నో సక్సెస్ అయ్యాయి సినిమాలు సక్సెస్ అయ్యాయని రాజకీయాల్లో సక్సెస్ అవుతారని చెప్పలేమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కోసం ఎంతో పనిచేస్తుందని వివరించారు. తెలంగాణ రావడానికి కాంగ్రెస్ మూల కారణమని ఏ వ్యక్తి వల్ల ప్రత్యేక తెలంగాణ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాగాంధీదేఅని కొనియాడారు. ఐతే విజయశాంతిపై నారాయణ ఖేడ్ కాంగ్రెస్ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేసిన వ్యాఖ్యలపై విజయశాంతి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాకముందే విజయశాంతి పార్లమెంటు సభ్యులు గా గెలిచారని గుర్తు చేస్తున్నారు. అనవసరంగా విజయ శాంతిని కాంగ్రెస్ నాయకులు టార్గెట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు విజయశాంతి అభిమానులు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి కొనసాగిన సంగతి తెలిసిందే!

# రేవంత్ రెడ్డిది దుష్టపాలన

మొదటిపేజీ తరువాయి..

జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమ్మర్జె÷న్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# ఢిల్లీ చుట్టూ తిరిగి రూపాయి తేలే

మొదటిపేజీ తరువాయి..

తెచ్చిన రూపాయి లేదు అంటూ రేవంత్ ఢిల్లీ టూర్ పై కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం. మీ మధ్యసంబంధం ఉంటే మాకేంటి, ఊడితే మాకేంటి. తెలంగాణకు ఒరిగేది ఏమిటి? అంటూ విమర్శించారు. గ్రామ గ్రామాన, గల్లీగల్లీల్లో మీకు ఓటేసి మోసపోయాం అంటూ జనం చివాట్లు పెడుతుంటే చీమకుట్టినట్టు కూడా లేని నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్ అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొహం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు ఆడలేక పాతగజ్జెలు అన్నట్లు హామీల అమలు చేతగాక గాలి మాటలు అంటూ కేటీఆర్ విమర్శించారు. గురువారం ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ పేర్కొన్నాడు. తానేవరో తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ వ్యాఖ్యలకు తాజాగా కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం? మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి, ఊడితే మాకేంటి? తెలంగాణకు ఒరిగేది ఏమిటి అంటూ కేటీఆర్ అన్నారు.

# కొలిక్కిరాని టిబిజెపి అధ్యక్ష పదవి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# స్పీకర్‌కు సామాజిక గుర్తింపు అంటగడతారా?

మొదటిపేజీ తరువాయి..

సామాజిక గుర్తింపు అంటగట్టడం ఏమిటని మాజీ ఐపీఎస్ ఆఫీసర్, బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్పందిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను ఆయన కోరినట్లు సమాచారం. దళిత అధికారి, దళిత జడ్జి, గిరిజన పోలీసు, బీసీ మంత్రి, మహిళా ఇన్ స్పెక్టర్ ఇవన్నీ ఆ వ్యక్తుల మనోభావాలను గాయపరుస్తాయి వాళ్లు ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి చేరుకొని ఉంటారు.ఆ పొజిషన్ లోకి రావడం వాళ్ల హక్కు అందుకే స్పీకర్‌కు సామాజిక గుర్తింపు అంటగట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా : షబ్బీర్ అలీ

**కామారెడ్డి- నీలగిరివార్త :** బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందన్నారు. స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం
15-3-2025


## ప్రజా, కుల ఉద్యమకారులకు వార్నింగ్ : బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్



నీలగిరి వార్త

ఆంధ్రప్రదేశ్ బిఎస్ఎస్ రాష్ట్ర కార్యాలయం బుదూరు గ్రామం నందు బిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజేయుడు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రజా,కుల ఉద్యమకారులకు ఉద్యమ భావజాలాలు ,రాడికల్ భావాలు, విలువలు ఇవి ఏమీ తెలియకుండా నేను ప్రజాసంఘనాయకుడును, కుల సంఘ నాయకుడును అంటూ వివిధ కుల, ప్రజా సంఘ నాయకులు ఆదోని డివిజన్లో సంపాదనే ధ్యేయంగా, నైతిక విలువలు లేకుండా ప్రజాస్వామ్య భావాలను తుంగలో తొక్కుతున్నారు. అలాంటి నాయకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాను నేను ఆ కుల సంఘ నాయకుడును నేను ఈ ప్రజా సంఘ నాయకుడును అంటూ రిజిస్ట్రేషన్లు లేకుండా జాతిని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జాతి, కుల ద్రోహులకు మొదటిసారిగా వార్నింగ్ ఇస్తున్నాను, మీ ధోరణిని మార్చుకోకపోతే మీరు ఎక్కడ అన్యాయం చేస్తూ ఎవరి దగ్గర ఎంత లాబింగ్ చేశారో అనేక విషయాలను జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు. నైతిక విలువలు, సాంఘిక విలువలు, ఆర్థిక విలువలు, చారిత్రక విలువలు వివిధ సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు ప్రజా కూల ఉద్యమాల్లో ఉంటే బాగుంటుందని తెలియజేశారు, ఎప్పటికైనా ప్రతిభా ఆధారంగా సంస్థాగత నిర్మాణం చేస్తే మన దేశం బాగుపడుతుందని తెలియజేశారు, నా దగ్గర కుల ఉద్యమకారులు ఎన్నెన్ని తప్పులు చేశారో ఎక్కెడెక్కడ డబ్బులు తీసుకుని లాబింగ్ చేశారో మొత్తం డేటా ఉంది అన్నారు, వారు వారి ధోరణి నీ మార్చుకోకపోతే త్వరలో తోక కత్తరిస్తానని హెచ్చరించారు అనేకమంది కుల, ప్రజా ఉద్యమకారులు అని చెప్పుకునే వారు మీ విలువలు దిగజార్చుకొని అన్యాయంగా బాధితుల పొట్ట కొట్టి లక్షల్లో, కోట్లల్లో సంపాదించుకున్నారు.మీ ధోరణి ను మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తే బాగుంటుంది లేకపోతే మీపై త్వరలో ఐటి రిటర్న్ వేస్తానని తెలియజేశారు, నేను ఏ కుల సంఘ నాయకులను, ఏ ప్రజా సంఘ నాయకులను అంటున్నానో వారికి తెలుసని తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సీతక్క



కూకట్ పల్లి మార్చి 14 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క నివాసంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి తన భద్రత సిబ్బంది కార్యాలయ నివాస సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి రంగుల పండుగలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక అని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి పోలీసులు చేసే కృషి అభినందనీయమన్నారు. ఈ వేడుకలలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యంగా మహిళామణులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో డీజే టిల్లుగా మారిన జగ్గారెడ్డి



కూకట్ పల్లి మార్చి14 నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ సంబరాల్లో హుషారుగా పాల్గొన్నారు. డీజే డ్యాన్సులు చేశారు. గత కొన్ని ఏండ్లుగా అక్కడ హోలీ వేడుకలు నిర్వహిస్తున్నారు. డీజే టిల్లు సాంగ్ కు అతను చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది త్వరలో సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు ఆయన ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్యాన్స్ చేస్తూ హోళీ వేడుకల్లో మల్లారెడ్డి సందడి



కూకట్ పల్లి మార్చి14 నీలగిరి వార్త

బోయిన్‌పల్లిలోని తన నివాసంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హోలీ సంబురాలు జరుపుకున్నారు. ఉదయం నుండి చిన్న పిల్లలు కాలనీవాసులు బిఆర్ఎస్ కార్యకర్తలు తో కలిసి ఉత్సాహంగా చిందులు వేస్తూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.
డప్పు కొడుతూ, చిన్నపిల్లలను ఉత్సాపరుస్తూ, డ్యాన్సులు చేస్తూ తన సతీమణికి రంగులు పూసిన మల్లారెడ్డి ఈ వేడుకలలో బిఆర్ఎస్ శ్రేణులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు చట్టబద్ధతే లక్ష్యం

**ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చేయాలి ..**

**బీసీ లకు ఎస్సీ హెూదా కోరడం రాజ్యాంగ విరుద్ధం**

**మాదిగ ఉద్యోగుల సమాఖ్య డిమాండ్**

నీలిగిరి వార్త ఎమ్మిగనూరు టౌన్



ఈ విధ్యా సంవత్సరం నుండే వర్గీకరణ ను అమలు చేసి వర్గీకరణ కు చట్టబద్దత కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎమ్మిగనూరు శాఖ డిమాండ్ చేశారు . ఎం ఈ ఎఫ్ తాలుకా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ,సలహాదారులు మాధన్న , ప్రసన్న రాజులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై సంవత్సరాల సుదీర్ఘ సామాజిక పోరాటాల ఫలితంగా దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు తీర్పు , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ తన నివే దికను సమర్పించిన నేపథ్యంలో ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించి ఈ విధ్యా సంవత్సరం నుండే వర్గీకరణ అమలు చేయాలని డిమాండు చేశారు , ఎం ఈ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిమ్మరాజు , తాలుకా నాయకులు బజారప్ప , రాజశేఖర్ , జయానంద్ మాట్లాడుతూ వర్గీకరణ కమీషన్ నివేదికను బహిర్గతం చేసి ప్రజల్లో ఉన్న అనుమానాలను తీర్చా లని కోరారు , మరియు ఎం ఈ ఎఫ్ తాలుకా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం నాటికి ముందే బీసీ లుగా ఉన్న కురువ / కురుబ కులస్తులకు ఎస్సీ హెూదా కోరడం , ఎమ్మి గనూరు శాసన సభ్యులు బీవి అసెంబ్లీ సాక్షిగా వారికి ఎస్సీ కుల దృవీకరణ పత్రాలు కోరడం ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమని , రాజ్యాంగంలో ఆర్టికల్ 340 ప్రకారం అది చెల్లదని , రిజర్వేషన్ల ఫలాల కోసం తరాలుగా బీసీ లైన వారికి రాజకీయ ప్రయోజనాల కోసం లేని పోనీ డిమాండ్లను చేసి ఎస్సీ సామాజికవర్గంలో అనేక అనుమానాలకు , అలజడికి తావివ్వడం ఎమ్మెల్యే బీవికి తగదని వారు అన్నారు .

ఎం ఈ ఫ్ తాలుకా అధ్యక్షులు ముప్పసాని సుధాకర్ మాటా ్లడుతూ నియోజకవర్గం లో మాదిగల , ఇతర దళిత సమస్యలను ఎప్పటికప్పుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పోరాటానికి పని చేస్తామని , మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమాజంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి తోడుగా ఉంటుందని , మాది కేవలం కుల ఉద్యమం మాత్రమే కాకుండా సామాజిక సేవ సంస్థ అని గుర్తు చేశారు , జిల్లా ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఆనంద్ , తాలుకా నాయకులు అశోక్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ , ఎంఈఎఫ్ , ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ద్వారా భవిష్యత్తు లో అనేక ప్రజా , న్యాయమైన పోరాటాలకు సిద్ధం అని అందుకు మాదిగ ఉద్యోగులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు , ముగతి ప్రతాప్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎంపార్టీమండలకార్యదర్శి, తెలంగాణరైతు సంఘంరాష్ట్రఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



మునగాల: మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి.అని సీపీఐ(ఎం)పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలో కలకోవ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరుబాటకార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు, వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను వాగ్దానాలను అమలు చేయడం లేదని అన్నారు.అర్హులైన పేదలకీ ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ తో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని,గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు, వితంతువు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని. కేరళ తరహాలో 18 రకాలు నిత్యవసర సరుకులు ప్రజా పంపిణీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వివిధ గ్రామాలలో ఎండి పోయిన వరి పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరినారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలనిఅన్నారు.లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీసభ్యులు మండవ వెంకటాద్రి, వెంకటకోటమ్మ, గ్రామ శాఖకార్యదర్శి జ్యోతిబాబు, పలువురు రైతులు,నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ సంబరాలు

**ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు**

హనుమకొండ నీలగిరి వార్త.



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాల యంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారు లతో కలిసి హెూలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వరం గల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హెూలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హెూలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**సంబరాల్లో పాల్గొన్న పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి,గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హెూలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందిం చారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హెూలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హెూలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హెూలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు.జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవ సాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జి ఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెూలీ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి: ఆర్డీవో రమాదేవి





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 14:
మెదక్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట హెూలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు.హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఆర్డిఓ క్యాంప్ కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాల్లో ఆర్డీవో కార్యాలయ సిబ్బందితో కలిసి ఆర్డిఓ రమాదేవి పాల్గొని ఆనందోత్సవాలతో రంగుల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హెూలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిం చారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హెూలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో ఆర్డీఓ రమాదేవి క్యాంపు కార్యాలయ సిబ్బంది,తదితరులుకు మర్యాద పూర్వకంగా రంగు బొట్టు పెట్టారు.అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ తీసుకొని ధూం,ధాంగా సంబరాలు చేసుకున్నారు.

## మల్కాజ్గిరి డివిజన్‌కి అండగా ఉంటా



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి
ఓల్డ్ నెరెడ్మెట్‌లో పేదింటి కుటుంబానికి చేదిన అఖిల తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించడంతో, ఆర్థిక ఇబ్బందులు కలవడంతో,ఆ విషయం తెలుసుకున్న కార్యకర్తలు జగదీష్ సంప్రదించడంతో పెల్లి విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ చేతుల మీదుగా 7000 రూపాయలు మరియు 100 కిలోల బియ్యం బస్తాలు మరియు నూనె ఇతర సామాన్లు అఖిల అమ్మమ్మ గారైన అండాలమ్మకు కాలనీ మహిళలతో కలిసి ఆర్థిక సాయం చేశారు, మల్కాజ్గిరి ప్రజల అండగా నేనుంటానని ఎవరు కూడా నిరాశ పడకూడదని ధైర్యం చెప్పడంతో కాలనీవాసులు చాలా సంతోషం అయ్యారు ఈ యొక్క కార్యక్రమంలో శ్యాంసుందర్, దాచపోయిన సాయినాథ్, జయరాం,నవీన్ గౌడ్, బాబా, భవాని, విజయలక్ష్మి, టింకు గౌడ్, శ్రీనాథ్, పద్మ, కల్పన, సరూప, జై శ్రీ, చోటు, సిద్దు, విశాల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హెూలీ సంబరాలు





తాండూరు / నీలగిరి వార్త
తాండూర్ లో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం చిన్న పెద్ద తేడా లేకుండా రంగులతో హెూలీ సంబరాలు జరుపుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం చిన్న పిల్లలతో కలిసి హెూలీ వేడుకలను జరుపుకున్నారు. తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రాత్రి కామిని కాల్చి పౌర్ణమి రోజు హెూలీ వేడుకలను జరుపుకున్నారు.

## కోర్టు ఆవరణలో న్యాయవాదుల హెూలీ సంబరాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో వేడుకలు రంగులకెలి హెూలిని వేములవాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా శుక్రవారం రంగుల రంగుల కలర్లను చల్లుకుంటూ ఘనంగా జరుపుకోవడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ హెూలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదని ఇది భారతీయ సంస్కృతిలో ఐక్యత ఆనందాన్ని పెంచే పండుగ అని అన్నారు. హెూలీ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్ గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికార్ శ్రీనివాస్ గుండ రవి కటకం జనార్దన్ పిల్లి మధు రేగుల రాజ్ కుమార్ సాగరం శ్రీధర్ గుజ్జే మనోహర్ భీమా మహేష్ బాబు హరికృష్ణ నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## హెూలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

**అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**జిల్లా ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ నగేష్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి14:
హెూలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం హెూలీ పండుగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయ అధికారుల సిబ్బందితో కలిసి రంగులు పూసుకుని హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హెూలీ పండుగ ఐక్యతకు చిహ్నమని,జాతీయ సమైఖ్య తాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హెూలీ ఒకటని అన్నారు.ప్రజలు హెూలీ ఆడిన తదుపరి బావులు,వాగులు,చెరువులు, గోదావరిలో స్నాలాలకు వెళ్ళొద్దని,సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 2000 రూపాయల చొప్పున 3 సిలిండర్లను గోదాం వద్ద అమ్మేశాడు

**ఔరంగాబాద్1వ వార్డు అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 14:
మెదక్ జిల్లా కేంద్రంలో గల భారత్ గ్యాస్ గోదాంలో పనిచేసే ఉద్యోగి గోదాం వద్దనే అధిక ధరలో సిలిండర్ లను శుక్రవారం హెూలీ పండుగ రోజు ఉదయం 10 గంటల సమయంలో గోదాంలో పనిచేస్తున్న వ్యక్తి అధిక ధరలకు సిలిండర్ లు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ కార్యకర్త ఔరంగాబాద్ ఒకటో వార్డు అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉద్యోగస్తులు ఉండగా వినియోగదారులకు ఇబ్బందికరంగా ఉందని ఆయన తెలిపారు. అతనిని వెంబడి ఫోటో కూడా తీశాడు.ఉదయం 10 గంటల సమయంలో మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్ 1 వ వార్డు అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్త బుడ్డ సత్యనారాయణ హెూలీ పండుగ సందర్భంగా ఇంట్లో సిలిండర్ అయిపోగానే 10 గంటల సమయంలోనే గోదాం వద్దకు వెళ్లి సిలిండర్ ఇవ్వమని అడిగితే అక్కడ పనిచేస్తున్న వాచ్మేన్ సిబ్బంది వేరే వ్యక్తులకు ఇచ్చారు.కానీ ఇతనికి మాత్రం ఇవ్వలేదని ఆయన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఒక్కో





సిలిండర్ ధర బ్లాక్ మనీ చేస్తూ 2000 రూపాయలకు అమ్మినట్లుగా ఒకటో వార్డు అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ కళ్ళముందే సిలిండర్లు తీసుకువచ్చి వేరే వ్యక్తులకు 2000 రూపాయ లకు అమ్మినాడని తెలిపారు. ఒక ఆటోలో కాళీ సిలిండర్లు 2 తీసుకొని రాగా అదే ఆటోలో అతనికి 3 నిండు సిలిండర్లు వేసి పంపాడని అతను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి ఇలాంటి ఎక్కువ ధరలకు సిలిండర్లు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ఎద్దేవా చేశారు.ఇలాంటి వ్యక్తుల వల్లనే భారత్ గ్యాస్ కంపెనీ సమస్త ఏజెన్సీకి చెడ్డ పేరు వస్తుందని అతను ఎద్దేవా చేశారు.ఇలాగే పని చేస్తున్న వాచ్మేన్ అనే వ్యక్తి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నట్లుగా భారత్ గ్యాస్ సమస్త ఎండి ఏజెన్సీ కి తెలియకుండా మోసపూరిత లెన్నో జరుగుతున్నట్లు సమాచారం తెలిపారు.అలాగే ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని అతనిని ఉద్యోగం నుంచి తొలగించి తీసివేస్తే వినియోగదారులకు చాలా లాభదాయకం ఉంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా నేను మీ సమస్త ఎండికి చెప్తానని బుడ్డ సత్యనారాయణ అతనికి చెప్పగా కూడా ఆ వాచ్మేన్ వ్యక్తికి చెప్పడంతో చెప్పుకో ఎవరికైనా చెప్పుకో ఎవరు కూడా నన్ను ఏం పీకలేరు. నీవు నాపై ఏం పీక్కుంటావో పీక్కోమని బెదిరించాడని ఔరంగాబాద్ కాంగ్రెస్ కార్యకర్త ఒకటో వార్డు అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ చేసినందుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె.ముజీబోద్దీన్ ల ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ మరియు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. దిష్టి బొమ్మ దహన కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో వారి మాయ మాటలను ఎండగడుతూ మాట్లాడినందుకు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై విదించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ లోని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు కాంగ్రెస్ పార్టీని వారి ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించడం జరిగింది.
ఈ దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిప్పిరి అంజనేయులు, జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, కుంబాల రవి యాదవ్, బల్వంత్ రావు, మల్లేష్ యాదవ్, చెలిమెల భాను ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా సదాశివ నగర్ మండల్ మొదేగం గ్రామంలో ఎంపీ యుపిఎస్ మోడెగాం పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశానికి హాజరైనటువంటి కల్చరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జై విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించడం జరిగింది.ఈ సమావేశంలో మోడెగాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రామారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం రోజున హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హెూలీ సందర్భంగా పాత స్నేహితులు మరియు యువత గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మరియు వివిధ సంఘాల అధ్యక్షులు యువకులు హెూలీ సంబరాలను మునిగిపోయారు. ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వివిధ రకాల రంగులను చల్లుకుంటూ లైబలై కార్యక్రమాన్ని రామాలయం వద్ద నిర్వహించుకుని అక్కడి నుండి గ్రామంలో వివిధ వార్డులు సంబంధించిన స్నేహితుల ఇండ్లకు వెళ్లి వారికి రంగులు పూసి స్నేహాన్ని చాటుకున్నారు. రామారెడ్డిలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు సంఘాలకు చెందిన అధ్యక్షులు యువజన సంఘం అధ్యక్షులు యూత్ సంఘం అధ్యక్షులు గ్రామ పౌరులు యువకులు హెూలీ సంబరాలలో పాల్గొన్నారు.

## లారీ ఢీ కొట్టి ఆటో బోల్తా

**7 గురికి గాయాలు ఆటో డ్రైవర్ మృతి**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
టేక్రియాల్లోని గ్రామ శివారులోని పెట్రోల్ బంకు వద్ద రోడ్ పై ఆటో వెల్లుచుండగా వెనకాల నుంచి తమిళనాడుకు రాష్టానికి చెందిన లారీ అతివేగంగా వచ్చి ఆటోని డీ కొనగా ఆటో బోల్తా కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలైనాయి. డ్రైవర్ ని ఆస్పటల్ తరలించగా ట్రీట్మెంట్ పొందుతూ మృతి చెందడం జరిగింది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హెూలీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు వేములవాడ సిఐ వీరప్రసాద్ మాజీ సేస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్లు. గోలి మహేష్ సిరిగిరి చందు క్రాంతి నరాల శేఖర్ జోగిని శంకర్. నీలం శేఖర్. ముద్ర కొల వెంకన్న. నీరటి.కిరణ్ కుమార్ దమ్ము భాస్కర్. దిలీప్ మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మీడియా మిత్రులు రమేష్ కాంగ్రెస్ బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొని హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .

## గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరి కాయల వేలం

మండల పరిధిలోని గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 17న కొబ్బరికాయలు. పూజా సామాగ్రి తదితర వస్తువులు అమ్ముకునేందుకు బహిరంగ వేలం నిర్వహించబడుతున్నదని ఆలయ ఈవో వెంకట చలపతి తెలిపారు ఈ వేలం కాలపరిమితి రెండు సంవత్సరాల కాలం ఉంటుందని వేలంలో పాల్గొనే వారు 30.000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనగలరు అని తెలిపారు.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హోలీ వేడుకలు అనంతరం మద్యం సేవించి వాహనాలు నడపరాదని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం తిప్పాపూర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు అంతేకాకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయిన వాహన అనుమతి పత్రాలు లేకపోయినా లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో మద్యం త్రాగి వాహనాలు నడిపినటువంటి వాహన దారులకు చలాన్లు విధించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## జిపి కార్యదర్శి సంతకం ఫోర్జరీ

### ఇద్దరిపై కేసు నమోదు

### ఎస్ఐ స్రవంతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు దోమకొండ ఎస్సై స్రవంతి తెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గ్రామపంచాయతీ సెక్రటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ డాక్యుమెంట్లు నకిలీ రసీదులు క్రియేట్ చేస్తూ, ఒక వ్యక్తి మణిపురం గోల్డ్ లోన్ లో నుంచి గోల్డ్ విత్ డ్రా చేసుకున్నారు. మరో వ్యక్తి పోలీసు కేసు షూరిటీల విషయంలో ఉపయోగించుటకు ప్రయత్నించారు. ఇద్దరు వ్యక్తులపై పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా దోమకొండ ఎస్సై డి స్రవంతి ఫోర్జరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నీలగిరి వార్త:-

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ప్రస్తుత టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హోలీ పండుగను పురస్కరించుకొని తన నివాసంలో హోలీ సంబరాలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం అగ్ర నేతలు అందరు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆనాడు కృతయుగంలో హోళిక భక్త ప్రహ్లాదుని మంటల్లోకి తీసుకు వెళ్లడం జరిగింది కానీ ప్రహ్లాదునికి ఏమి కాలేదు. హొలిక అగ్నికి ఆహుతి అయింది. ఈ విధంగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీ ఆ రోజు నుంచి జరుపుకుంటారని ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలియజేయడం జరిగింది.

## హోలీ సంబరాలు జరుపుకున్న ఉపాధి హామీ కూలీలు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 14



మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పనిలో భాగంగా, పని అయిపోయిన తర్వాత, ఉపాధిహామీ కూలీలతో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు, మరియు మేట్ సురభి రమేష్, హోలీ వేడుకలను పని ప్రదేశంలో జరుపుకున్నారు, ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనిలో పాల్గొని, హోలీ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీరు చేసినటువంటి శ్రమను కూడా మరిచిపోయి ఈ రంగుల పండుగలో మీయొక్క సంతోషాన్ని ఒకరికొకరు పంచుకొని, ప్రశాంతమైనటువంటి పని ప్రదేశంలో చక్కని వాతావరణంలో హోలీ వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉపాధిహామీకూలీలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానుఅని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మరియు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ బదిలీ

### ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ బదిలీ బాధాకరం

### ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు.

### డీఎస్పీ శ్రీనివాస్ బదిలీ ఆపేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రజలు అంటున్నారు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టినా నుండి ఒక్క రిమార్కు కూడా రాకుండా ఉత్తమ డీఎస్పీగా సేవలందించి బదిలీపై వెళ్తున్న డిఎస్పి శ్రీనివాస్ బదిలీ వెంటనే ఆపేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనే డీఎస్పీ శ్రీనివాస్ ఉత్తమ సేవలందించి ప్రజల మందనాలు పొంది బదిలీపై వెళ్లడం బాధాకరమని ఆయనను బదిలీ నిలిపివేయాలని పలువురు కోరుకుంటున్నారు అయిన చేదించిన కేసులు మరియు అయినా ఎల్లారెడ్డి నియోజక వర్గానికి చేసిన సేవలను ప్రజలు కొనియాడారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ ఒక పోలీస్ అధికారికంగా కాకుండా ఒక ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అన్నగా తమ సేవలు అందించి తెలంగాణ రాష్ట్రంలోనే ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ మల్చుకునే విధానం అభినందనీయమని మరియు ప్రజలతో ఎలా నడుచుకోవాలో తెలిసిన వ్యక్తి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ అని ప్రజలు అంటున్నారు అలాంటి మంచి వ్యక్తిని ఎల్లారెడ్డి డీఎస్పీగా కొనసాగించాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## డాక్టర్స్ కాలనీలో హోలీ సంబరాలు

### హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త

హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం డాక్టర్స్ కాలనీలో డాక్టర్స్ హోలీ సంబరాలు నిర్వహించారు. ఒకరిపై ఒకరి రంగులను జల్లుకుంటూ ఆనందాల మధ్యన హోలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో రంగుల తో ఆనందాలు వెల్లివిరియాల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ , డాక్టర్ మోతిలాల్ , దువ్వ వెంకటేష్, నక్క వెంకటేష్, సయ్యద్ మొయిన్ పాషా, నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోలీ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ వాసవి కళ్యాణ మండప ఆవరణములో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం శ్రీ వీరభద్ర స్వామి ముదిగొండ ఆల యంలో భోజనాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి ఐపిసి లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ జోన్ చైర్మన్ నీలా బిక్షమయ్య ఆర్య వైశ్య సంఘం వాసవి క్లబ్ కార్యదర్శి గార్లపాటి శ్రీని వాసులు కోశాధికారి ఎడుకుల పుల్లయ్య వనిత క్లబ్ కార్యదర్శి వీరమల్ల భాగ్యలక్ష్మి కోశాధికారి శిలా చంద్రకళ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం తగదు:పల్లె వెంకటరెడ్డి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో జాప్యం తగదని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా 14 వ వార్డులో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమందికి స్థలాలు ఉన్న ఇందిరమ్మ ఇండ్లు రాలేదన్నారు. ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారంటీలో పింఛన్లు పెంచుతామని, మహిళలకు 2500 ఇస్తామని, చెప్పినా నేటికీ అమలు నోచుకోలేదు అన్నారు. చాలా మందికి 500 రూపాయల గ్యాస్ రాయితీ కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తుమ్మ కొమ్మ యోన,చిన్నం వీరమల్లు,పాశం వెంకట నారాయణ,రేపాకుల వీరస్వామి,ఇందిరాల త్రివేణి, ఇందిరా లక్ష్మి, ఇందిరా నరసయ్య,పాశం వీరబాబు,శీలం వెంకన్న, రేపాకుల వెంకన్న తదితరులు ఉన్నారు. ఈ వార్డులో మైసమ్మ అనే వృద్ధురాలు ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అనేటికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు కాలేదని వెంటనే ఆమెకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మందుల వాళ్ళ బజార్లో మురుగు కాలువలేక ఇబ్బందులు పడుతున్నారు.

## స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్యా విలువలకు విఘాతం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు అర్ధసత్యాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ఎత్తి చూపుతున్న జగదీశ్ రెడ్డి ని కుట్రపూరితంగానే రేవంత్ సర్కార్ డైవర్షన్ డ్రామాతో సస్పెండ్ చేయించిందని ధ్వజమెత్తారు కనీసం అసెంబ్లీ రికార్డులు పరిశీలిద్దాం అని కోరిన స్పీకర్ పట్టించుకోకుండా సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించడమే అన్నారు ఎమ్మెల్యే పై విధించిన సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు మాట్లాడుతూ సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నోరు నొక్కి వేయడానికి అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరిస్తున్నారు అన్నారు సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ కుట్రకు తెర లేపారు అన్నారు రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి గల్లా సైదులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి షేక్ అలీ కీత జయమ్మ ధనమూర్తి పత్తిపాటి రమ్య నాగరాజు మాజీ వైస్ ఎంపీపీలు మల్లెపల్లి వీరబాబు రెక్కల శాంబిరెడ్డి ములకలపల్లి రాంబాబు పార్టీ నాయకులు గువ్వల వీరన్న నందిరెడ్డి సైదిరెడ్డి వీరమల్ల సుందరయ్య తోట బిక్షం కృష్ణమోహన్ హుస్సేన్ మియా అశోక్ మట్టయ్య రవీందర్ అంజి శిగం సత్యనారాయణ కట్టా సతీష్ నరసింహారావు నాగరాజు శ్రీను రాము రాజశేఖర్ రెడ్డి సుందర్ దావీదు వీరబాబు మహమ్మద్ శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు



నీలగిరి వార్త:

హోలీ పండుగను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కైలాసు శ్రీనివాస్ రావు గుప్తా హోలీ సంబరాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి నాయకులు మాజీ నీలకంటేశ్వర ఆలయ చైర్మన్ బాపూజీ వచనాలయం డైరెక్టర్ కోవూరి జగన్ గుప్తా, మరప్రభు గుప్తా పలువురు సీనియర్ వైశ్య సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి సిఐ రవీంద్ర నాయక్

### ఎస్సై బొజ్జ మహేష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని పోలీస్ స్టేషన్ హోలీ పండుగను పురస్కరించుకొని ఎల్లారెడ్డి సిఐ రవీంద్ర నాయక్, ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ హోలీ సంబరాలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ మహేష్ కుమార్ ఎల్లారెడ్డి పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పోలీస్ స్టాప్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

## పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద కామ దహనం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గురువారం రాత్రి కామ దహన పండగ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యన్నారాయణ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద పిడకలతో, కట్టెలతో కాముని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటలు పాడుతూ ఘనంగా కామ దహన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, పెద్దలు, యువకులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## డీఎస్పీ శ్రీనివాస్‌ని హోలి పండుగ శుభ సందర్భంగా సమాచార హక్కు చట్టం: రాష్ట్ర కార్యదర్శి లెగ్గెలరాజు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు హోలీ పండుగను పురస్కరించుకుని డీఎస్పీ శ్రీనివాస్ నీ లెగ్గల రాజుమర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డీఎస్పీకి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు సాయిబాబా, తాడ్వాయి మండల అధ్యక్షులు గణేష్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగరేపాల శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

### రేపాలశ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరైన ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 14



మునగాల:మునగాలమండల పరిధిలోని రేపాల గ్రామంలో భక్తిశ్రద్ధలతో కొలిసిన వారికి కొంగుబంగారం వలే వరాలు ప్రసాదించే శ్రీ రేపాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి ఆలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య,మరియు కమిటీసభ్యుల ఆధ్వ ర్యంలో స్వామివారికళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి ముందు ఆలయ ఆవరణలో,వందలాదిమంది భక్తుల సమక్షం లో శ్రీశ్రీలక్ష్మీనరసింహస్వామి చెంచు లక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలను పల్లకిలో ఏర్పాటుచేసి డోలు సన్నాయి వాయిదాలు, కాగడాల దీపోత్సవాలతో ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో అంగరంగ వైభవంగా కనుల పండువగా ఎదుర్కోల కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండ పంలో స్వామివారి అమ్మవార్లకు సాంప్రదాయవకంగా కళ్యాణాన్నిజరిపించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా మాధవరం గ్రామం మేడ్చల్ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రేపాల లక్ష్మీనరసింహస్వామిదేవాలయ కమిటీ చైర్మన్ సారిక రామయ్య, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వరికల రమేష్, మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, శివాలయ చైర్మన్ ముత్తయ్య, వరికల చంద్రయ్య, చిట్యాల ప్రభంజన్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలను జయప్రదం చేయండి

### "దేవస్థానం చైర్మన్ సారిక రామయ్య యాదవ్"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామం లో శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ సారిక రామయ్య యాదవ్ మాట్లాడుతూ, మార్చి 17వ తారీఖున సోమవారం ఉదయం 10 గంటలకు వసంతోత్సవం(గాందోలి) నిర్వహిస్తున్నట్లు, ఉత్సవ నిర్వహణ దాతలు ఎలక బిందు నరేందర్ రెడ్డి మునగాల మాజీ ఎంపీపీ దంపతులు, మరియు కుచం నరసయ్య ఇందిరమ్మ, దంపతులు, నరసింహుల గూడెం, సారిక నాగరాజు శ్రావణి గార్లు, మరియు విక్రమార్కుడు గొప్ప సాంఘిక నాటకం నిర్వహణ, దేవస్థాన చైర్మన్ సారిక రామయ్య యాదవ్, నాగలక్ష్మి, దంపతులు, మరియు సారిక అఖిల్, లోహిత, అదే రోజున సోమవారం మధ్యాహ్నం 12



గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ నిర్వహణకు దాతలు: బత్తుల ఉషా శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ రేపాల, మొగిలిచర్ల వెంకటేష్, సారిక నాగరాజు, రావులపెంట సైదులు, చిట్యాల నరేందర్ రెడ్డి, రావుల ప్రసాద్, గండు సుందరయ్య, పింగళి మహేష్, దాతలుగా ముందుకు వచ్చారని వారికి ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని దేవాలయ కమిటీ చైర్మన్ హరిక రామయ్యయాదవ్ తెలిపారు.

## మండలంలో వరి కోతలు షూరూ... ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం విక్రయాలు

### ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి...



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 14

మునగాల మండల పరిధిలోని గ్రామాలలో రైతులు వరి కోతలు షూరూ అయ్యాయని ప్రభుత్వం వెంటనే ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల పరిధిలోని రైతులు వేడుకుంటున్నారు. గత సంవత్సరం రైతులు తమ వరి పంటలు కొనిన చివరి దశలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ముందుగా ధాన్యం అమ్ముకున్న రైతులు నష్టపోయినట్లు తెలిపారు. ఈసారైనా ప్రభుత్వం వరి కోతలు ప్రారంభం దశలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రూ.500లు బోనస్ కల్పించాలని మండల పరిధిలోని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మటంతో రైతులు నష్టపోతున్నారని రేపాల గ్రామానికి చెందిన రైతులు మొగిలిచర్ల సత్యనారాయణ, సారిక పెద్దరామయ్య,తమఆవేదనను వ్యక్తంచేశారు.తరువాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఉపయోగం ఉండదని వారు వెల్లడించారు.

## డయల్ యువర్ డి. ఎం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :



డయల్ యువర్ డి ఎం కార్యక్రమం లో బూర్గంపహాడ్ నుండి పల్లం చందు మాట్లాడుతూ బూర్గంపహాడ్ బస్టాండ్ నందు టైం టేబుల్, టాయిలెట్స్ మరియు డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలని కోరగా టైం టేబుల్ ఏర్పాటు చేపిస్తామని తెలిపినారు,భద్రాచలం నుండి బేబీ, శ్రీనివాస్ రావు, చైతన్య, మరియు ఎం. కనకయ్య మాట్లాడుతూ 6.00 గంటలకు బయలు దేరే కరీంనగర్ బస్సు ని 6.15 గంటలకు మార్చాలని మరియు డౌన్ లో చేగరిశల స్టేజి కావాలని కోరగా పరిశీలిస్తామని డి ఎం తెలిపినారు. భద్రాచలం నుండి కృష్ణ మాట్లాడుతూ చర్ల రూట్ లో కుదునూరు స్టేజి వద్ద బస్సు లు ఆపడం లేదని మరియు లాస్ట్ బస్సు భద్రాచలం నుండి రాత్రి 7.30 గంటలకు కాకుండా 8.15 లేదా 8.30 గంటలకు బయలు దేరాలని కోరారు. దానికి డి ఎం మాట్లాడుతూ కుదునూరు స్టేజి లో తప్పకుండా ఆపేలా చర్యలు తీసుకుంటామని అలాగే లాస్ట్ నైట్ అవుట్ బస్సు టైమ్ మార్చడం పై ఆలోచిస్తామని తెలిపినారు. కలివేరు నుండి ఆంజనేయులు మాట్లాడుతూ కలివేరు గ్రామంలో శివాలయం వద్ద బస్సు లని ఆపాలని కోరగా వెంటనే బస్సు ని ఆపే లాగా చర్యలు తీసుకుంటామన్నారు. భద్రాచలం నుండి సునీల్ మాట్లాడుతూ భీమవరం బస్సు కావాలని కోరారు. అందుకు డి ఎం కొత్త బస్సు లు రాగానే తప్పకుండా పెడతామని తెలిపారు. ఆఖరిగా భద్రాచలం నుండి సాయిబాబా మాట్లాడుతూ కూకట్పల్లి వరకు బస్సులు కావాలని అడగగా ప్రస్తుతం అయిదు బస్సు లు కూకట్పల్లి వరకు వెళుతున్నాయని ఇంకా ఎక్కువ బస్సు లు అవసరమైనచో పరిశీలిస్తామని తెలిపారు.

## ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని రథాన్ని లాగి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ నీలగిరి వార్త.

శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హాసన్పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు నుంచి ఎర్రగట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే గారు ఎర్రగుట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువాతో సత్కరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురం తండాలో హెూలీ పండుగ - రంగుల సందడి

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 14.

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం తండాలో హెూలీ పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా గ్రామస్తులు అందరూ కలిసి కట్టుగా ఈ రంగుల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లి ఆనందాన్ని పంచుకున్నారు.

**గ్రామమంతా రంగుల హంగామా.**

ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంగా మారింది. యువకులు, మహిళలు, పిల్లలు రంగుల వేడుకను అద్భుతంగా జరుపుకున్నారు. రంగుల్ని పరస్పరం చల్లుకుంటూ స్నేహభావాన్ని వ్యక్తం చేశారు. సంగీతం, నృత్యాలు, ఆటపాటలతో పండుగ మరింత ఉత్సాహంగా సాగింది.

**సాంస్కృతిక ఘనత.**

హెూలీ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల మధ్య అన్యోన్యత పెరిగిందని, ఈ పండుగ సామాజిక ఐక్యతను పెంపొందించేదని వారు అభిప్రాయపడ్డారు.



ఈ వేడుకలో ప్రతి ఒక్కరూ ఎంతో ఉల్లాసంగా పాల్గొని హెూలీ మహెూత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. రంగుల ఈ పండుగ గ్రామస్థులకు ఆనందాన్ని, స్నేహాన్ని అందించిన ప్రత్యేకమైన సందర్భంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

## సాష్టాంగ నమస్కారాలు??



తల్లికి దండాలు?
తండ్రికి దండాలు?
మా విద్యార్థుల
కన్న తల్లిదండ్రులకు
మా సాష్టాంగ నమస్కారాలు??

మేం ఏ పాపం చేశాము?
ఎవరిని మోసం చేసాం?
గురువులుగా మీ ముందు
మేం ద్రోహులుగా నిలబడ్డాం?

మా శిష్యరికం
మా మెడలకు
శిక్షలు వేలాడదీసింది

తల్లిదండ్రుల్లారా!
పిల్లలుజి
విధించిన శిక్షలవి
శిష్యరికాన్ని గౌరవించి
మా శిక్షలను మేమే
అమలుపరచుకుంటున్నాం!?

ఎవరినీ
ఏమీ అనటం లేదు
ఎవరినీ
కొట్టలేక తిట్టలేక
మేమే తిట్టుకుంటున్నాం
మేమే కొట్టుకుంటున్నాం
మా శిక్షలను మేమే
అమలుపరచుకుంటున్నాం!?

ఏం నేరం చేసామో?
ఏం ఘోరం చేసామో?
తెలిసిన నేరానికి
తెలియని నేరానికి
మేమే తీర్పు ఇచ్చుకుంటున్నాం!
సాష్టాంగ నమస్కారాలతో
మీ ముందు గుంజీలు తీస్తున్నాం!?
– కట్టెకోల చిన నరసయ్య
9951260316

(విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులలో మార్పు కోసం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతా రమణ విద్యార్థులకు సాష్టాంగ నమస్కారం చేస్తూ గుంజీలు తీసిన సంఘటనకు స్పందన.....)

## శభాష్ మట్టెవాడ పోలీస్.




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడిని మట్టెవాడ పోలీసులు రక్షించారు. మట్టెవాడ సిఐ గోపిరెడ్డి కథనం ప్రకారం ఎల్లంబజార్ కు చెందినా శివకుమార్ తన వ్యక్తిగథ సమస్యలు ఆర్థిక పరిస్థితులవల్ల ఆత్మహత్యయత్న%శీ% చేసుకోడానికి రెండవ అంతస్థు పైకి వెల్లగ స్థానికులు గమనించి పోలిసులకు సమాచారం ఇచ్చారు. మట్టెవాడ బ్లూ కోల్ట్స్ సిబ్బంధి అయిన శ్రీనివాస్ మరియు వేణుగోపాల్ వెంటనే అక్కడికి చేరుకోని స్థానికుల సహాయంతో కిందపడకుండ వల అడ్డుగా పెట్టించి పైకి వెల్లి శివకుమార్కు నచ్చజెప్పి అతడిని కిందకు తీసుకొచ్చి వారి కుటుంబీకులకు అప్పజెప్పారు. అత్యంత చాకచక్యంతో యువకుడి ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్స్ సిబ్బంధి నీ స్థానిక ప్రజలు మట్టెవాడ %ూజూ% నందిరాం నాయక్ %జ× ι%.గోపి అభినందించారు.

## హెూలీ పండుగ వేళ తీన్మార్ స్టెప్పులతో దద్దరిల్లిన కమిషనరేట్ కార్యాలయము

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త మార్చి 14.

హెూలీ వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అధికారులు, సిబ్బంది తీన్మార్ స్టెప్పులతో సందడి చేసారు. హెూలీ పండుగను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా జరుపుకున్నారు. ఈ రోజు ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్కు అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హెూలీ సంబురాల్లో సిపితో పాటు డిసిపి, ట్రైనీ ఐపిస్తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి బ్యాండ్ వాయిద్యాల నడుమ తీన్మార్ స్టెప్పులతో హెూలీ సంబురాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్తో ఇతర పోలీసులు సైతం బ్యాండ్ వాయిస్తూ పోలీసులతో్ల జోష్ని నింపడంతో అధికారులు, సిబ్బంది ఉత్సహంగా స్టెప్పులు వేస్తూ పరస్పసరం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు పోలీస్ కమిషనర్ను అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. పండుగ వేళ పోలీస్ కమిషనర్ విధులు పోలీస్ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతి నిధులు, సిబ్బంది సైతం పోలీసులతో కలిసి హెూలీ సంబురాల్లో పాల్గొని డీజే టిల్లు పాటలకు చిందేసారు.ఈకార్యక్రమములో ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ మనన్భట్, అదనపు డిసిపి సురేష్



కుమార్తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.పోలీస్ కమిషనర్తో హెూలీ సంబురాలు జరుపుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే.హెూలీ సంబురాల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోలీస్ కమిషనరేట్కు చేరుకోని పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని పండుగశుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే పోలీస్ కమిషనర్ తీన్మార్ స్టెప్పులు వేసారు. పశ్చిమ ఎమ్మెల్యే వెంట మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ.వి శ్రీనివాస్ వున్నారు.

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న బల్దియా కమిషనర్

### అధికారులు సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం హెూలీ పండుగను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయం లో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భం గా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కుటుంబసభ్యులు, అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది కమిషనర్ కు హెూలీ పర్వదినం ను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ లు రవి కుమార్ శ్రీనివాస్ డి ఈ లు రంగారావు కృష్ణ మూర్తి ఏ ఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగు రంగుల రంగేలీ హెూళీని ఉత్సాహంగా జరుపుకున్న బహుజనలు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని చలపర్తి గ్రామంలో బహుజనులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న రంగు రంగుల హెూళీ పండుగ సంబరాలను బహుజనులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లతో పాటు గౌడ గీత కార్మికులు, ఫోటో గ్రాఫర్ లతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. భారత దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న హెూళీ పండుగ సంబరాల సందర్భంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ రంగులు విరజిల్లే రంగుల కేళి హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బహుజన నాయకులు కొమ్ముక బాబు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బాబ్జి, మాచినపల్లి రాజేంద్ర చారి, ముత్యాల శివ ముదిరాజ్, కలకొండ సత్యం చారి గౌడ సంఘం నాయకులు పూజారి రాజు గౌడ్, పూజారి రాంబాబు



గౌడ్, పూజారి తిరుమలేష్ గౌడ్, గొడిశాల రవి గౌడ్, కోటగిరి శంకర్ గౌడ్, నెదురు నాగరాజు ముదిరాజ్, కొండ్లె అశోక్, కొండ్లె శ్యామ్, చెల్లోజి రాజు చారి, మేకల రాజేందర్ ముదిరాజ్, గిరి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.